క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గొబ్బి పూజలు

కంచిలి: మండల కేంద్రం కంచిలితోపాటు వివిధ గ్రామాల్లో ధనుర్మాసం ప్రారంభం నుంచి చేపట్టిన గొబ్బి పూజలను భోగి పండగతో ఘనంగా ముగించారు. నెలరోజుల పాటు ఈ పూజల్ని బాలికలు ఎంతో భక్తి శ్రద్ధలతో చేశారు. చివరి రోజైన సోమవారం ఆటపాటలతో చేపట్టి, వేడుకను పూర్తిచేశారు. మండల కేంద్రంలో మెయిన్‌రోడ్డు, బలియాపుట్టుగ కాలనీల్లో పూజలు జరిగాయి.

ముగిసిన ధనుర్మాస మేలుకొలుపు

టెక్కలి: ధనుర్మాసం సందర్భంగా నెల రోజుల క్రితం ఆరంభమైన మేలుకొలుపు నగర సంకీర్తనలు సోమవారంతో ముగిశాయి. టెక్కలి మండలం రావివలస, జయకృష్ణాపురం గ్రామాల్లో మేలుకొలుపు నగర సంకీర్తనలు ముగించారు. అనంతరం అన్న సమారాధన, కుంకుమ పూజలు నిర్వహించారు.

ఉత్సాహంగా రంగవల్లిక పోటీలు

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ గ్రామంలో సోమవారం నిర్వహించిన రంగవల్లిక పోటీల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శివానందగిరిపై కొలువైన త్రినాథస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించిన రంగవల్లిక పోటీల్లో వంది మంది మహిళలు పాల్గొన్నారు. కీలు మోహిని, యు.కుమారి, మురపాల నీతు, పి.ధనలక్ష్మి, జి.నిష మొదటి ఐదుస్థానాల్లో నిలవగా.. వారికి కమిటీ పెద్దలు బహుమలు ప్రదానం చేశారు.

బంగారు పతాంగి..



బంగారు గాలిపటం

కాశీబుగ్గ: కాశీబుగ్గ సూది మొనపైన బియ్యం గింజంత సైజ్‌లో బంగారు గాలి పటాన్ని (పతాంగి) పలాస–కాశీబుగ్గకు మున్సిపాలిటీకి చెందిన కొత్తపల్లి రమేష్ తయారీ చేసి చూపరులను ఆకట్టుకున్నారు. సంక్రాంతి పేరుతో ఉన్నటువంటి ఈ గాలిపటం కేవలం 0.20 మీల్లీగ్రాముల బంగారంతో తీర్చిదిద్దారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

సోంపేట: బారువ గ్రామంలో పూర్వవిద్యార్థి సంఘం 64వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పరిసర గ్రామాల ప్రజలు ప్రదర్శనలు తిలకించారు.

ఉద్దానంలో గంగిరెద్దుల సందడి



బల్లిపుట్టుగలో గంగిరెద్దు ప్రదర్శన

కవిటి: సంక్రాంతిని పురస్కరించుకుని గంగిరెద్దుల వాళ్లు కవిటి ఉద్దానంలోని పలు గ్రామాల్లో సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో రైతుల ఇళ్లకు వెళ్లి వారివద్ద నుంచి బియ్యం, నగదు, వస్త్రాలు సేకరించి తమ గంగిరెద్దుల నాట్యంతో వారినుంచి కట్నాలు తీసుకున్నారు.

మార్కెట్ కళకళ



రద్దీగా మారిన టెక్కలి మార్కెట్ రోడ్డు

టెక్కలి: సంక్రాంతి పర్వదినం కోసం పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల వారంతా వివిధ సామగ్రి కొనుగోలుకు తరలిరావడంతో సోమవారం టెక్కలి మార్కెట్ కళకళలాడింది వస్త్ర, పూజా సామగ్రి దుకాణాల వద్ద కొనుగోలు హడావుడి కనిపించింది. ప్రధాన జంక్షన్‌లు జనంతో కిటకిటలాడాయి.

బాధితునికి ఆర్థిక సాయం

సోంపేట: బాణసంచా పేలిన ఘటనలో నేతాజీనగర్‌కు చెందిన ఎలక్ట్రీషియన్ ఉమాశంకర్ గాయపడ్డాడు. దీంతో వైద్యులు అతని కుడి చేతిమణి కట్టు వరకు తొలగించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేతాజీనగర్‌కు చెందిన స్థానికులు స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20 వేలు ఉమాశంకర్‌కు సోమవారం అందజేశారు.

పెద్ద పండుగకు సర్వం సిద్ధం

• ఉత్సాహంగా భోగి పండుగ

సంక్రాంతి పండుగ కోసం పల్లెలు, పట్టణాలు ముస్తాబయ్యాయి. పెద్దపండుగను ఘనంగా జరుపుకోవడానికి ప్రజలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మంగళవారం నాటి పెద్ద పండుగ రోజున పెద్దలకు పూజించేందుకు నూతన వస్త్రాలు, ఇతన సామగ్రిని సిద్ధం చేశారు. కాగా భోగిని సంప్రదాయబద్ధంగా సోమవారం జరుపుకున్నారు. భోగభాగ్యాల భోగి మంటలను తెల్లవారుజాము నుంచే ఉత్సాహంగా వేశారు. తలంటిస్నానాలు ఆచరించి పిల్లలు..పెద్దలు పిడకలు, కర్రలను మంటల్లో వేసి సందడి చేశారు. పిల్లలకు భోగిపళ్లనుకాగా సంక్రాంతి రోజు కోసం వివిధ వస్తుసామగ్రి కొనుగోలు కోసం వచ్చిన వారితో మార్కెట్లు రద్దీగా మారాయి. – సాక్షి నెట్‌వర్క్



కవిటి: రాజపురంలో భోగి మంట వద్ద యువకులు



కవిటి: కళింగపట్నం సముద్ర తీరంలో భోగి మంట



కంచిలి: మఠం కంచిలిలో భోగి మంట



టెక్కలి: ఎన్టీఆర్ కాలనీలో భోగి మంటలు వేస్తున్న స్థానికులు



నందిగాంలో భోగి మంట వద్ద యువకులు



కాశీబుగ్గ: పలాస వైశ్యసంఘం ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద భోగిమంట



కాశీబుగ్గ: పలాసలోని ఇంటివద్ద భోగి మంట వెలిగిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష



కాశీబుగ్గ: శ్రీనివాసనగర్‌లో భోగిమంట వద్ద ఉపాధ్యాయులు, ఉద్యోగులు



ఇచ్ఛాపురం రూరల్: డొంకూరులో భోగిమంట



సోంపేట: మామిడిపల్లిలో భోగిమంట వద్ద యువత సందడి



కంచిలి: బలియాపుట్టుగ కాలనీలో..



కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయంలో భోగి సందడి



ఇచ్ఛాపురం: బెల్లుపడలో భోగిమంట వద్ద మహిళలు



ఇచ్ఛాపురంబస్టాండ్ కూడలిలో ఏర్పాటుచేసి భోగిమంటలు

రెండు దశాబ్దాల తరువాత ఒకే వేదికపై..



ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు



సంక్రాంతి కానుకను అందజేస్తున్న గ్రామస్తులు

నందిగాం: స్థానిక ఉన్నత పాఠశాలలో 2005–06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా 20 ఏళ్ల తరువాత ఒకే చోట కలిసిశారు. దీనికి చదువుకున్న పాఠశాల ఆవరణే వేదికైంది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. చదువులు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించి వారి ఆశీర్వాదాలు పొందారు.

నిరుపేదలకు సంక్రాంతి కానుక

సంతబొమ్మాళి: మకర సంక్రాంతి సందర్భంగా నౌపడ గ్రామంలో నిరుపేదలకు నిత్యవసర వస్తువులతో పాటు మహిళలకు చీరలు, మగవాళ్లకు లుంగీ, తవ్వాళ్లు సోమవారం అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 1300 విలువ చేసే వస్తువులను 13 మందికి అందజేశారు. నడిమింటి నాగరాజు, పిలక రాజశేఖర్‌రెడ్డి, లోపింటి జయకష్టారెడ్డి, సాహుకారి నరసింగరావు, మెరువ కోదండరావు రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దువ్వాడ ఆర్థికసాయం



టెక్కలి: సాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



కాశీబుగ్గ: భావనాపురం సేవా కార్యక్రమంలో ఉద్యోగులు

టెక్కలి: భోగి పర్వదినం సందర్భంగా పలువురికి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. అక్కవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ కార్యకర్త రాజన్న మృతి చెందడంతో ఆ కుటుంబానికి రూ. పది వేలు, స్థానిక మేదరవీధికి చెందిన ఆరి లక్ష్మి, ఆరి ఎల్లమ్మ తదితరులకు నిత్యావసర సరుకులతో పాటు ఐదు వేల రూపాయలను అందజేశారు.

కాశీబుగ్గ: మందస మండలంలోని భావనపురం పరిసర గ్రామాల్లో గిరిజనులకు పండ్లు దుస్తులు, చాక్లెట్లును ఉపాధ్యాయ, ఉద్యోగులు అందజేశారు. ఏపీఎన్‌జీవో పలాస అధ్యక్షులు బోనెల గోపాల్, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి గవ్వ భీమారావు, స్థానిక గిరిజన నాయకుడు సవర ధర్మారావు, ఉప సర్పంచ్ సవర గౌరీ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి



మధుకేశవరావు

వజ్రపుకొత్తూరు: జిల్లాలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ జిల్లా ఆర్గనైజేషనల్ కార్యదర్శిగా నియమితులైన దువ్వాడ మధుకేశవరావు చెప్పారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డాక్టర్ సీదిరి అప్పలరాజు నాయకత్వంలో పార్టీని మరింత పటిష్టం చేయడమే లక్ష్యమన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించినందుకు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ సమన్వయకర్త సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

భోగి మంటలో ఎయిర్‌పోర్టు ప్రతులు..

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు, మందస మండలాల పరిధిలో కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం చేసిన ప్రతిపాదలను వ్యతిరేకిస్తూ సంబంధిత పత్రులను భోగి మంటలో వేసి నిరసన తెలియజేశారు. ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం భూ సేకరణకు వ్యతిరేకంగా రైతులతో వామపక్ష నాయకులు కలిసి వంకులూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ భూములను బలవంతంగా లాక్కొని కార్పొరేటు కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రభుత్వాలు పునుకుంటున్నాయని మండిపడ్డారు. సీపీఐ నాయకులు చాపర వేణుగోపాల్, లిబరేషన్ జిల్లా కార్యదర్శి సన్యాసిరావు, సీహెచ్ రవి, జోగి అప్పారావు, లండ ఈశ్వరరావు, సుశీల ఉన్నారు.

మురిపింటివానిపేటకు రోడ్డు నిర్మిస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

వజ్రపుకొత్తూరు: మండలంలోని పల్లివూరు పంచాయతీ మురిపింటివానిపేటకు పక్కా రహదారి నిర్మిస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సోమవారం ఆమె ఆ గ్రామంలో సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. నూకలవానిపేట నుంచి మురింటివానిపేట వరకు తారు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని..కచ్చితంగా రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎం.పాపారావు, వి. వెంకటన్న చౌదరి, బత్తిన మోనరావు, వంక రామారావు, లండ వాసు, పి.ఈశ్వరరావు, గోవింద పాపారావు, దున్న షన్ముఖరావు, చింత నాయణమూర్తి, నూకల తులసీరావు పాల్గొన్నారు.

క్విజ్ విజేత పూండి లైబ్రరీ జట్టు



ప్రశ్నపత్రాన్ని విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు తదితరులు

కవిటి: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆర్.బైరిపురంలో బైరిపురం కల్చరల్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉత్తరాంధ్రస్థాయి క్విజ్ పోటీల్లో విజేతగా పూండి లైబ్రరీ జట్టు నిలిచింది. గ్రామపెద్ద పుల్లట ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ క్విజ్ ప్రశ్నపత్రాన్ని విడుదలచేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. రైజ్‌సంస్థ స్పాన్సర్‌గా వ్యవహరించిన ఈ పోటీల్లో విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురంమన్యం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన 52 టీంలు పాల్గొన్నాయి. స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా పది జట్లను తుది పోటీలకు ఎంపిక చేశారు. వీరిలో పూండి లైబ్రరీ జట్టు ప్రథమ, నెల్లిమర్ల ద్వితీయ, తృతీయస్థానంలో తోటమ్మతల్లి గ్రూప్ మురహరిపురం జట్లు గెలుచుకున్నాయి. విజేతలకు ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ బహుమతులను అందజేశారు.

సంక్రాంతి మెరుపులు..

కాశీబుగ్గ: పలాసకు ప్రపంచ ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిన జీడిపప్పుకు గుర్తుగా నిర్మించిన జీడి పండుతో కూడిన పిక్క బొమ్మకు మున్సిపల్ అధికారులు విద్యుత్ వెలుగులు అద్దారు. సంక్రాంతి నేపథ్యంలో వస్తున్నవారు దీన్ని చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



విద్యుత్ వెలుగుల్లో జీడిపిక్క బొమ్మ సెంటర్

వైభవంగా గోదాదేవి కల్యాణం



కవిటి: ప్రగడపుట్టుగ రామాలయం ఆవరణలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు



కవిటి: బెజ్జిపుట్టుగలో గోదారంగనాథుల కల్యాణమహోత్సం



నందిగాం: సుబ్బమ్మపేటలో గోదాదేవి కల్యాణం చేస్తున్న పురోహితులు



టెక్కలి: శ్యామసుందరస్వామి ఆలయంలో రంగనాథ సమేత గోదా దేవి కల్యాణ మహోత్సవం



ఇచ్ఛాపురం: జగన్నాథస్వామి ఆలయంలో కల్యాణ ఘట్టం

గోదారంగనాథుల కల్యాణోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం ప్రారంభం నుంచి ప్రత్యేక పూజలు చేస్తూ భోగి రోజున కల్యాణం చేయడంతో ధనుర్మాసపూజలు పూర్తి చేయడం ఆచారం. లక్ష్మీనృసింహస్వామి, వేంకటేశ్వర, చక్రధరపెరుమాళ్, సీతారామాలయాల్లో జరిగిన కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు నిర్వహించగా.. భక్తులు కనులారా వీక్షించి తరించారు. – సాక్షి నెట్‌వర్క్

వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడుగా పైల చిట్టి



పైల చిట్టి

పలాస: వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామానికి చెందిన పైల వెంకటరావు (చిట్టి)ను అధిష్టానం నియమించింది. ఇతను గతంలో పలాస పీఏసీఎస్ అధ్యక్షునిగా, పలాస మండల కమిటీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షునిగా సేవలు అందించారు. పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇచ్ఛాపురం రూరల్: కళామతల్లిని నమ్ముకొని వందలాది మంది కళాకారులు తమ వృత్తిని కొనసాగిస్తున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ కోరారు. ఈదుపురం గ్రామంలో మహతీ సాంస్కృతిక కళా సేవా సంస్థకు చెందిన క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 50 ఏళ్లు నిండిన డప్పు కళాకారులకు పింఛన్ అందించిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా వారిని ఆదుకోవాలని కోరారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, కాయ భీమసేన్, గౌరవ అధ్యక్షుడు గొనప కృష్ణమూర్తి, అధ్యక్షుడు రంగాల జానకీరామ్, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి తిప్పన ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం